

2లో

## గోపుర నిర్మాణాలు...మెడికల్ కాలేజీ నిర్మాణాలు పరిశీలించిన ఎమ్మెల్యే

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 22 ఆదివారం సంపుటి : 27 సంచిక : 233

## పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

- మంత్రి సురేష్



అగ్ని న్యూస్,ఒంగోలు: అమరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి అని రాష్ట్ర పుర పాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. శనివారం ఆయన పోలీసు అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని ఎ పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ లో జిల్లా పోలీసు యంత్రాంగం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీసులు 2లో

## చెత్త తీసి.. మట్టి పోసి.. కంచె వేస్తే...!

- రూ.కోటి 20 లక్షలు ఖర్చు



అగ్ని న్యూస్, మార్కాపురం:మార్కాపురం చెరువు కు గుండ్లకమ్మ నుంచి నీటిని సరఫరా చేసే కాల్వ అధ్వాన్నంగా తయారైంది...దీనిపై గతంలో అగ్ని న్యూస్ వార్త ఇచ్చింది. అప్పటికే కాలువ ఆధునీకరణ పనులు చేయడం కోసం టెండర్లు పిలిచారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లి కి చెందిన మెషర్స్ సాయి క్యూ అండ్ యస్ సొల్యూషన్ సంస్థ టెండర్ దక్కించుకుంది. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద ఈ పనులు చేపడతారు. కోటి 20లక్షల రూపాయలకు టెండర్ పాడిన సదరు సంస్థ కాల్వలో పేరుకు పోయిన చెత్తను తొలగించింది. చెట్లు కొట్టేసి శుభ్రం చేసింది. కాల్వకు ఇరువైపులా మార్జిన్ లను మట్టి పోసి కాస్తా బాగుంది అనిపించారు. 2లో

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

- ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా ఆహ్వానించిన ఆలయ కమిటీ సభ్యులు



2లో

## వైద్యులు మీ ఇంటికే వచ్చి వైద్యం చేస్తారు

- సురక్షతో మీకు రక్షణ
- ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం: వైద్యులు మీ ఇంటికి వస్తారు..మీ చేయి చూసి మందులు ఇస్తారు..మీ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి అని మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్షపథకం ప్రారంభించారు అని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. శనివారం మార్కాపురం పట్టణంలో స్థానిక జిల్లా పరిషత్ 2లో

## గోపుర నిర్మాణాలు...మెడికల్ కాలేజీ నిర్మాణాలు పరిశీలించిన ఎమ్మెల్యే



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం నాలుగు గోపురాల నిర్మాణాల పనులను, మెడికల్ కాలేజీ నిర్మాణపనులను మార్కాపురం శాసనసభ్యులు కెపి నాగార్జున రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమెడికల్ కాలేజీ నిర్మాణాలు వేగవంతం చేయాలని, నాణ్యమైన నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం లో నిర్మాణంలో ఉన్న నాలుగు గోపురాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంటమున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళి కృష్ణ, ఏవన్ గ్లోబల్ విద్యాసంస్థల చైర్మన్ షంషీర్ అలి భేగ్ ఎయంసీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి,తర్లుపాడు ఎంపీపీ భూలక్ష్మి సుబ్బారెడ్డి, ఏపి ఎంఎస్ఎంఈ డైరెక్టర్ మేడా బద్రినాథ్ , మునిసిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్, తర్లుపాడు నాయకులు మురారి,కౌన్సిలర్లు కొత్త కృష్ణ,సిరాజ్ పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేస్తారని కొనియాడారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ దేశరక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న కృషి అజరామం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా ఎస్పీ మల్లికా గర్గ్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్త తీసి.. మట్టి పోసి.. కంచె వేస్తే...!

ఇంకా ఏమి పనిచేస్తారని విచారిస్తే కాల్వకు ఇరువైపులా కంచె వేస్తారని తెలిసింది. అయితే ఈ చిన్న చిన్న పనులకు ఏకంగా 120లక్షలు కేటాయించారు ఏం అని అనుమానం వస్తుంది. దాదాపు రెండు కిలోమీటర్ల దూరం ఈ పనులు చేపడతారు. డబ్బులు పోతేపోని కాలువ బాగుపడింది అంతే చాలు అని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్,కామరోలు: మండల కేంద్రం కొమరోలు గ్రామంలో వెలసిన శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి మాతా ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రుల ఉత్సవాలలో గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు తీర్థ ప్రసాదాలు అందచేశారు. ముందుగా పలువురు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అన్నాను మేళ తాళాలతో స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సారె వెంకట నాయుడు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, పలువురు వైసీపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## వైద్యులు మీ ఇంటికే వచ్చి వైద్యం చేస్తారు

బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఇంటికి వైద్యులు వెళ్లి రోగుల జబ్బు నయం చేసే విధంగా ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక్క పైసా ఖర్చు లేకుండా అన్ని వ్యాధులకు ఈ క్యాంపుల ద్వారా ఉచిత వైద్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గొలమరి శ్రీనివాస రెడ్డి,పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ అలీబేగ్,సీనియర్ మెడికల్ ఆఫీసర్ రాహుల్, ఎంఎస్ఎంఈ స్టేట్ డైరెక్టర్ మేడ బద్రీనాథ్, మున్సిపల్ కమిషనర్ గిరీష్ కుమార్, మున్సిపల్ డిఈ సుభాని, కౌన్సిలర్లు కొత్త కృష్ణ, సిరాజ్, ప్రసాద్, షేక్షావలి, రామలక్ష్మి, ఉత్తమ్ కుమార్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సతీష్, కో ఆప్షన్ సభ్యులు మయూరిఖాసిం,వైద్య సిబ్బంది,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష

అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మండలం భూపతిపల్లి గ్రామ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసీల్దార్ మంజునాథ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష పేద ప్రజల కు ఆరోగ్య రక్ష అని అన్నారు. గ్రామంలో ఉన్నటువంటి పేదప్రజలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు మందులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఈఓపిఆర్డీ రామ్మోహన్ రెడ్డి, భూపతిపల్లి సర్పంచ్ మున్నంగి కోటేశ్వరి, బొందలపాడు సర్పంచ్ తుమ్మ రవణమ్మ, ఎంపీటీసీమల్లాపురం లక్ష్మీదేవి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు, వైద్యాధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## సనాతన ధర్మం రక్షణ కోసం కృషి చేద్దాం

- మాజీ చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం

అగ్ని న్యూస్,పొదిలి: సనాతన ధర్మం రక్షణ కోసం మనందరం కలిసి కట్టుగా కృషి చేయాలని విశ్రాంత చీఫ్ సెక్రటరీ ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. పొదిలి మండలం ఓబులక్కపల్లి గ్రామంలో శ్రీ కంచి కామకోటి పీఠం వారిచే నిర్మించబడుచున్న సనాతన ధర్మ సేవాగ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాబోయే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించబోవుచున్న పాఠశాల విశేషాలు, విషయాలు తెలియచేయటానికి ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ , సహాయక సిబ్బంది పరిచయ సభ లో ఎల్వీ సుబ్రహ్మణ్యం కీలకమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. రిటైర్డ్ ఎండోమెంట్స్ కమీషనర్ ఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ సనాతన సాంప్రదాయం బతికితేనే మన దేశం అగ్రస్థానంలో ఉంటుంది అని అన్నారు. మహస్వామి అనుంగు శిష్యులు గణేషన్ (94), ప్రముఖ వ్యాపారవేత్త స్వాతి గ్రానైట్స్ అధినేత గూడా రామ్మోహన్, పొదిలి బ్రాహ్మణ సంఘ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషణ ఆహార ప్రదర్శన



అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు నగర పంచాయతీ నంద్యాల రోడ్డు అర్బన్ హెల్త్ క్లినిక్ సెంటర్ పరిధి నల్లబండ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. గిద్దలూరు ఇన్చార్జి సిడిపిఓ జ్యోతి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలకు, బాలింతలు చిన్నారుల ఆరోగ్యం కోసం అందిస్తున్న వైయస్సార్ సంపూర్ణ పోషక ఆహార ప్రదర్శన నిర్వహించారు.కార్యక్రమంలో వార్డ్ మహిళ సంరక్షకురాలు క్రిస్టియన్, అంగన్వాడి టీచర్లు నాగరత్నమ్మ, ధనలక్ష్మి, రామలక్ష్మి ,ముంతాజు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ ర్యాలీ




అగ్ని న్యూస్, మార్కాపురం: పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో పోలీసులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసం నిరంతరం పని చేస్తారని తెలిపారు.విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులకు ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ లు కోటేశ్వరరావు, సువర్ణ, రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర నాయక్, ఎఎస్ఐలు కృష్ణుడు, అల్లావుద్దీన్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్స్,ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.




# అధ్వాన్నంగా మారిన సుంకేసుల రోడ్డు

అగ్ని న్యూస్, పెద్దారవీడు: పెద్దారవీడు మండలం పుచ్చకాయలపల్లి నుంచి సుంకేసుల వెళ్ళు మూడు, నాలుగు కిలోమీటర్ల రోడ్డు వర్షాలు పడి కంకర రాళ్లు బయటపడి గుంతలుగా ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.గత మూడు, నాలుగు సంవత్సరాలనుండి ఇదే పరిస్థితి ఎప్పటికి ఈ పరిస్థితి మారుతుందో అని వేచి చూడాల్సి వస్తుందని సుంకేసుల, కలనూతల, గుండంచర్ల మూడు గ్రామస్తుల ప్రజలు వాపోతున్నారు.కొత్త వారు ఈ ఊర్లకు రావాలంటే స్లిప్ అయ్యి ఎక్కడ కింద పడతామో అని భయభ్రాంతులకు గురవుతున్నారు.ఎన్ని సార్లు అధికారులకు విన్నవించుకొని మొరపెట్టుకున్న చూసి చూడనట్టుగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.గత మూడు నెలల క్రితం ఆటో డ్రైవర్ లు మట్టి పూడ్చి మరమ్మతులు చేసినా చిన్నపాటి వర్షానికే రోడ్డు,రోడ్డులాగా లేకుండా కొట్టుకుపోయి రాళ్లు బయటపడి గుంతలుగా మారి ప్రమాదాలు అయ్యే పరిస్థితి ఏర్పడింది.వెలిగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాలు అని పట్టించుకోకుండా వదిలేసినా సుంకేసుల కొండ ప్రాంతం రోడ్డు ఇప్పటికైనా అధికారులు మేల్కొని రోడ్డుకు ఇరువైపులా మరమ్మతులు చేయించాలని మూడు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



అగ్ని న్యూస్, మార్కాపురం రూరల్: మండలంలోని దరిమడుగు గ్రామ సమీపంలోని ఏ వన్ గ్లోబల్ కాలేజీ వద్ద ఆర్టీసీ బస్సు బైక్ ను ఢీకొన్న సంఘటనలో వల్లెం హరిబాబు (21) మృతి చెందాడు. ఈ సంఘటన లో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి.క్షతగాత్రులను 108 వాహనంలో జిల్లా వైద్యశాలకు తరలించారు.మృతుడు వల్లెం హరిబాబుది దొనకొండ మండలం రుద్రసముద్రం గ్రామం. బైక్ పై వెనుక కూర్చున్న టీచర్ సాధు కోటేశ్వరరావు కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# డాక్టర్ సేవలు భేష్



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నల్ల బండ సచివాలయం పరిధి లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈ శిబిరానికి పక్షవాతం సోకి నడవలేని స్థితిలో ఒక వ్యక్తి వస్తే, నేరుగా ఓ వృద్ధుని దగ్గరికి వెళ్ళి గిద్దలూరు సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ షేక్ నాయబ్ రసూల్. వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఔదార్యం పట్ల స్థానికులు అభినందనలు తెలిపారు.

## ఉప్పలపాడు గ్రామం లో

# గడప గడపకు



అగ్ని న్యూస్, పొదిలి: మండలంలోని ఉప్పలపాడు పెంచాం లో శనివారం ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.కరపత్రాలు పంపిణీ చేశారు. ముందుగా గ్రామ సచివాలయం , రైతు బరోసా కేంద్రం ప్రారంభించారు. మాజీ సర్పంచ్ ఉలవ గోపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కే పి నాగార్జున రెడ్డి కి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కాశిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, జిల్లా సేవా దళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీను, ఫస్ట్ క్లాస్ కాంట్రాక్ట్ కల్లం సుబ్బారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పొదిలి పట్టణ అధ్యక్షులు నూర్జహాన్ బేగం, ఉద్యోగ సంగ నాయకులు గూడూరి వినోద్, సర్పంచ్ జీ.ఏసేబు, కే.వెంకటేశ్వర్లు, ఉలవ పెద్ద బ్రహ్మయ్య, కల్లూరు బసవయ్య, ఉప్పలపాడు వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కె. చిన్న వెంకటేశ్వర్లు,గోగినేని ముసలయ్య, అధికారులు, సచివాలయం సిబ్బంది, వైకాపా నాయకులు, పాల్గొన్నారు.

# సీఎం కలల సాకారమే సచివాలయ వ్యవస్థ

## - ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి



అగ్ని న్యూస్,తర్లుపాడు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కలల సాకారమే సచివాలయ వ్యవస్థ అని మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీ పరిధిలో 40 లక్షల వ్యయంతో సచివాలయ భవనాన్ని, 21,80,000 రూపాయల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన, ఎంపీపీ సూ రెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి, జడ్పిటిసి వెన్న ఇందిరా హనుమ రెడ్డి లతో కలిసి శనివారం ప్రారంభించారు.అనంతరం కలుజువ్వలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ శిఖామణి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 15 వేల సచివాలయాలను ఏర్పాటుచేసి 1,36,000 మందికి కొత్తగా సచివాలయాలు ఉద్యోగాలను కల్పించాలన్నారు. అంతేకాక నాలుగు లక్షల మంది వాలంటీర్ లను నియమించి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజా రంజకంగా పరిపాలిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేవారిలో కులం, మతం, రాజకీయం, ఎలాంటి వివక్షత చూపకుండా సులువుగా ఉండేందుకు అన్ని వ్యవస్థలను ఒకే చోటా ఏర్పాటు చేసి అవినీతికి పాల్పడకుండా ప్రజల వద్ద పాలనతో ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు చూసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నవరత్నాలను ప్రవేశపెట్టి పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు శ్రీకరం చుట్టాలన్నారు. ప్రతి ఒక్కరికి విద్యా,వైద్యం ప్రతి అందాల అన్న దృఢమైన సంకల్పంతో విప్లాత్మకమైన మార్పులను చేపట్టి రాష్ట్ర ప్రజలను అన్ని విధాల ఆదుకుంటున్నాడన్నారు. ప్రస్తుతం దేశంలోనే అవినీతిరహిత రాష్ట్రంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపల్ చైర్మన్ బాల మురళీకృష్ణ ఏ వన్ గ్లోబల్ కాలేజీ కరస్పాండెంట్ షంషీర్ ఆలీబేగ్ పాల్గొన్నారు. ముందుగా కలుజువ్వలపాడు గ్రామ వైఎస్ఆర్ పార్టీ నాయకులు మంద కొండారెడ్డి, సర్పంచ్ శిఖామణి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డికి డప్పులు మేళాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైఎస్ఆర్సిపి కౌన్సిల్ సభ్యులు సూరెడ్డి రామ సుబ్బారెడ్డి , మండల వైఎస్సార్సీపీ పార్టీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల సింగిల్ విండో అధ్యక్షుడు కొందరు సత్యనారాయణ రెడ్డి, రాగ సముద్రం సర్పంచ్ టిరమణారెడ్డి, గంట వెంకట్ రెడ్డి, వై రామిరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ, తాసిల్దార్ అబ్దుల్ హమీద్, ఎంపీడీవో ఎస్ నరసింహులు, మండల వ్యవసాయ అధికారి తిరువీధుల వెంకటేశ్వర్లు అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మండల స్థాయి వైఎస్ఆర్సిపి గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా సజావుగా జరిగేందుకు తర్లపాడు మండల ఎస్సై వేముల సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణారెడ్డి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టపగలే చోరీ



అగ్ని న్యూస్, పొదిలి: పొదిలి పట్టణంలో పట్టపగలే చోరీ జరిగింది. చోరీ జరిగిన స్థలాన్ని యస్సై సైదులు, క్లూస్ టీం అధికారులు పరిశీలించారు.పొదిలి విశ్వనాధపురం వెంకయ్యస్వామి దేవస్థానం సమీపంలో ఓ ఇంట్లో చోరీ జరిగింది.ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ చేసిన తీరును క్లూస్ టీం పరిశీలించారు.బీరువాలో ఉన్న బంగారం, వెండి, ఇరవై వేలు నగదును దోచుకెళ్లినట్లు గుర్తించారు.బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## శ్రీ కాళరాత్రి దేవి అలంకరణ లో



## శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి

అగ్ని న్యూస్ ,త్రిపురాంతకం: మండల కేంద్రం త్రిపురాంతకం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమద్ బాల త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారు 7 రోజు శ్రీ కాలరాత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.గజ వాహనంపై దేవస్థానం ప్రాంగణంలో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి పీఠమును మోయుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, అర్చకులు విశ్వం,ప్రసాద శర్మలు,ధర్మకర్తల మండలి సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కలుజువ్వలపాడు లో బాబు తో నేను



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని కలుజువ్వలపాడు గ్రామ పంచాయతీ లో ని మేకలవారి పల్లి గ్రామంలో టీడీపీ తర్లుపాడు మండల అధ్యక్షుడు ఉడుముల చిన్నప రెడ్డి ఆధ్వర్యంలో బాబు తో నేను కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కరపత్రాలు పంచుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి వివరిస్తూ 9261292612 ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు.ఈ కార్యక్రమం లో తర్లుపాడు మండల మాజీ ఎంపీపీ ఏసుదాసు, ఐటిడిపి గణేష్,తెలుగుదేశం నాయకులు కలుజువ్వలపాడు,మేకలవారిపల్లి గ్రామాల తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగనన్న సురక్ష సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే అన్నా రాంబాబు**

అగ్ని న్యూస్,కొమరోలు:ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ను సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ హైస్కూలు నందు సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో బాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు అని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సారె వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న బాబుతో నేను

అగ్ని న్యూస్,మార్కాపురం:మార్కాపురం నియోజకవర్గంలో బాబు తో నేను ఇంటింటికి ప్రచారం కార్యక్రమం జరుగుతుంది. పట్టణం లోని 8 వ వార్డ్ లో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలుతున్నాయని ప్రశ్నించే వారిపై కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్నారని విమర్శించారు. కార్యక్రమం లో మార్కాపురం పట్టణ, 8 వ వార్డ్ తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం - మార్కాపురం

మార్కాపురం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం అమ్మవారి శాల లో శనివారం దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమాలలో పాదర్తి వెంకట నారాయణ దంపతులు, రామడుగు గోపి దంపతులు, పాదర్తి మధు దంపతులు,పెరుమాళ్ళ శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. అర్చకులు జొన్నాబట్ల రాము శర్మ పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలను కమిటీ అధ్యక్షులు చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, కార్యదర్శి సూరె సుబ్బారావు, కోశాధికారి రామడుగు రమేష్ తదితరులు పర్యవేక్షించారు.















Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)